ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 20-06-2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బీహార్‌లో పర్యటించి, పలు అభివృద్ధి ప్రాజెక్టులకు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.
2. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ రోజు బెంగళూరులో - ఆదిచుంచనగిరి విశ్వవిద్యాలయం క్యాంపస్‌ను ప్రారంభిస్తారు.
3. అంతర్జాతీయ యోగా దినోత్సవానికి 24 గంటల కౌంట్‌డౌన్ ఈ ఉదయం హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో ప్రారంభమైంది.
4. భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టెండూల్కర్-ఆండర్సన్ ట్రోఫీ సిరీస్‌లో భాగంగా ఈరోజు లీడ్స్ లోని - హెడింగ్లీలో మొదటి టెస్ట్ మ్యాచ్ ప్రారంభమవుతుంది.

----------------------

**PM VISIT BIHAR**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బీహార్‌లో పర్యటిస్తారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో సివాన్ జిల్లాలోని పచ్రుఖి బ్లాక్ పరిధిలోని జసౌలిలో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. జసౌలి నుండి వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా పట్టణాభివృద్ధి, మురుగునీటి శుద్ధి, ప్రధానమంత్రి ఆవాస్ యోజన 5 వేల 900 కోట్ల రూపాయలకు పైగా విలువైన రైల్వేలకు సంబంధించిన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలు చేస్తారు.ఈ ప్రాంతంలో రైల్వే మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తూ, బీహార్, ఉత్తరప్రదేశ్‌లను కలిపే 400 కోట్ల రూపాయలకు పైగా విలువైన కొత్త వైశాలి-డియోరియా రైల్వే లైన్ ప్రాజెక్టును ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. ఉత్తర బీహార్, ఉత్తరప్రదేశ్‌లోని పూర్వాంచల్ ప్రాంతానికి మెరుగైన రైలు అనుసంధానం కోసం, ప్రధానమంత్రి పాటలీపుత్ర, గోరఖ్‌పూర్ మధ్య ముజఫర్‌పూర్ - బెట్టియా

గుండా వెళ్లే వందే భారత్ ఎక్స్ ప్రెస్‌ను జెండా ఊపి ప్రారంభిస్తారు. పాటలీపుత్ర జంక్షన్ నుండి గోరఖ్‌పూర్ వరకు కొత్త వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలును ప్రవేశపెట్టడం వల్ల పశ్చిమ బీహార్, తూర్పు ఉత్తరప్రదేశ్ ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కలలు నెరవేరుతాయి. సరన్ జిల్లాలోని మార్హౌరా ప్లాంట్‌లో నిర్మించిన అత్యాధునిక లోకోమోటివ్‌ను జెండా ఊపి ప్రారంభిస్తారు. 1800 కోట్ల రూపాయలకు పైగా విలువైన నమామి గంగే ప్రాజెక్ట్ కింద ఆరు మురుగునీటి శుద్ధి ప్లాంట్లను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. 3 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన నీటి సరఫరా, పారిశుధ్యం, STP ప్రాజెక్టులకు కూడా ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు.

**NSD**

------------------------------

**MORN. AMIT SHAH-BENGALURU**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ రోజు బెంగళూరులో - ఆదిచుంచనగిరి విశ్వవిద్యాలయం క్యాంపస్‌ను ప్రారంభిస్తారు. ఈ ప్రాంతంలో ఉన్నత విద్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంపై కేంద్రం దృష్టి సారించడానికి ఇది నిదర్శనం. ఇదిలా ఉండగా ఈ నెల 22, 23 తేదీలలో అమిత్ షా ఛత్తీస్‌గఢ్ లో పర్యటిస్తారు. ఈ ప్రాంతంలో అంతర్గత భద్రత, అభివృద్ధిని బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కోవడంలో, ముఖ్యంగా  అత్యంత వెనుకబడిన జిల్లాల్లో అభివృద్ధిని వేగవంతం చేయడంలో కేంద్ర రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు.

**NSD**

------------------------------

**PRESIDENT-UTTARAKHAND VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మూడు రోజుల పర్యటన నిమిత్తం నిన్న డెహ్రాడూన్ చేరుకున్నారు. జాలీగ్రాంట్ విమానాశ్రయంలో ఆమెకు గవర్నర్ - లెఫ్టినెంట్ జనరల్ గుర్మీత్ సింగ్, ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, ఇతర ప్రముఖులు స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది

ముర్ము ఈరోజు రాష్ట్రపతి నికేతన్‌లో వివిధ ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేస్తారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ఉద్యానవనానికి శంకుస్థాపన చేస్తారు. ఈ నెల 24 నుండి రాష్ట్రపతి నికేతన్, రాష్ట్రపతి తపోవన్‌ను సాధారణ ప్రజలకు సందర్శనార్థం తెరిచి ఉంచుతారు.

**NSD**

-----------------------------

**ASHWINI VAISHNAV RUSSIA**

కేంద్ర రైల్వే, సమాచార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ నిన్న రష్యా ఉప ప్రధాన మంత్రి అలెక్సీ ఓవర్‌చుక్‌ను కలిశారు. రవాణా, అనుసంధానం, మౌలిక సదుపాయాలు అరుదైన లోహాలు వంటి రంగాలలో సహకారాన్ని బలోపేతం చేయడంపై ఈ సమావేశంలో చర్చించారు.

**NSD**

-----------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

------------------------

**TELANGANA- COUNTDOWN IYD**

అంతర్జాతీయ యోగా దినోత్సవానికి 24 గంటల కౌంట్‌డౌన్ ఈ ఉదయం హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో కేంద్ర ఉక్కు, బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతోంది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లకు చెందిన యోగా సాధకులు, యువత, విద్యార్థులు పాల్గొంటున్నారు. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, భారత మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు ఖుష్బు సుందర్, సినీ నటులు సాయిధరమ్ తేజ్, మీనాక్షి చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రముఖులు. కేంద్ర బొగ్గు

గనుల మంత్రి కిషన్ రెడ్డి నిన్న సాయంత్రం కార్యక్రమ ఏర్పాట్లను పాల్గొనేవారి భద్రత, సౌకర్యాలను సమీక్షించారు. నిర్వాహకులు, ప్రముఖులు, రాజకీయ నాయకులు, క్రీడాకారులు, సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు, వైద్యులు, ప్రముఖ వ్యక్తులను కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. రేపు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా చేగూర్‌లోని కన్హా వెల్‌నెస్ సెంటర్‌లో 3 వేల మందికి పైగా దివ్యాంగులు పాల్గొనే కార్యక్రమానికి కేంద్ర మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ హాజరవుతారు. ఈ కార్యక్రమాన్ని NIEPID నిర్వహిస్తోంది.

**NSD**

-----------------------------

**JUAL ORAM (FOR MORNING BULLETIN)**

గిరిజన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం దాదాపు 2.5 లక్షల కోట్లు ఖర్చు చేస్తోందని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం చెప్పారు. గిరిజన వర్గాల అభివృద్ధి కోసం వివిధ మంత్రిత్వ శాఖలు ఈ డబ్బును ఖర్చు చేస్తున్నాయని మంత్రి తెలియజేశారు.

**NSD**

-----------------------------

**INDIA ENGLAND CRICKET TEST**

భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు టెస్టు మ్యాచ్‌ల టెండూల్కర్-ఆండర్సన్ ట్రోఫీ సిరీస్‌లో భాగంగా ఈరోజు లీడ్స్ లోని - హెడింగ్లీలో మొదటి టెస్ట్ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం మూడున్నర గంటలకు ప్రారంభమవుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ బ్యాట్స్ మెన్లు లేకపోవడంతో, అందరి దృష్టి భారత కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై ఉంది. కాగా కొత్త అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీని - నిన్న జేమ్స్ అండర్సన్, సచిన్ టెండూల్కర్ సమక్షంలో ప్రారంభించారు.

**NSD**

-----------------------------

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ నెల 29వ తేదీ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 123వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్, AIR న్యూస్ వెబ్‌సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్‌లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు తెలుగు అనువాదాన్ని రాత్రి 8 గంటలకు పున: ప్రసారం చేస్తాయి.

**NSD**

-----------------------------

**IMD WEATHER**

జార్ఖండ్ లో ఈ రోజు అతిభారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉండటంతో బారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. కాగా దేశ రాజధాని ఢిల్లీలో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. బీహార్, రాజస్థాన్, ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, కోస్తాంధ్ర, అండమాన్ నికోబార్ దీవులలో ఉరుములు, మెరుపులతో కూడిన గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.

**NSD**

-----------------------------

**SIKKIM-KAILASH MANSAROVAR YATRA**

ఈరోజు ప్రారంభం అయ్యే కైలాస మానస సరోవర యాత్ర ప్రశాంతంగా సాగేందుకు సిక్కింలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. నాతోలా పాస్ నుంచి ఈ ఉదయం ప్రారంభమయ్యే ఈ యాత్రను గవర్నర్ ఓం ప్రకాష్ మాథూర్ జెండా ఊపి ప్రారంభిస్తారు. ఈ యాత్ర మొదటి విడతలో 36 మంది యాత్రికులతో పాటు విదేశాంగ శాఖకు సంబంధించిన ఇద్దరు అధికారులు తమ ప్రయాణాన్ని మొదలుపెడతారు. ఈ యాత్రలో పది యాత్రీకుల బృందాలు పాల్గొంటాయి. ఐదేళ్ల విరామం తర్వాత ఈ యాత్ర జరగనుంది.

**NSD**

-----------------------------

ఎండ్

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వినవచ్చు.

--------------------

**SKS :: AARTI MP-I**
**20.06.2025**
**PM VISIT BIHAR**

Prime Minister Narendra Modi will visit Bihar today. He will address a public meeting at Jasauli under Pachrukhi block in Siwan district around 12 noon. The Prime Minister will inaugurate and lay the foundation stone for multiple development projects related to urban development, sewage treatment, PM Awas Yojna and railways worth over 5900 crore rupees via video conferencing from Jasauli.

Boosting railway infrastructure in the region, the Prime Minister will inaugurate the new Vaishali-Deoria railway line project connecting Bihar and Uttar Pradesh worth over 400 crore rupees and flag off a new train service on this route. For better rail connectivity to North Bihar and Purvanchal region of Uttar Pradesh, the Prime Minister will also flag off the Vande Bharat Express between Patliputra and Gorakhpur via Muzaffarpur and Bettiah. The introduction of the new Vande Bharat Express train between Patliputra Junction to Gorakhpur fulfills the much awaited demand of people of Western Bihar and Eastern Uttar Pradesh. He will flag off a state-of-the-art locomotive built at the Marhowra ( मढ़ौरा) Plant in Saran district for export to the Westtern African country Republic of Guinea. This is the first export locomotive manufactured in this factory in Bihar. The engines are equipped with high-horsepower engines, advanced AC propulsion system, microprocessor-based control systems, ergonomic cab designs and incorporate technologies like regenerative braking.

In line with his commitment to conservation and rejuvenation of river

Ganga, the Prime Minister will inaugurate six Sewage Treatment Plants (STPs) under the Namami Gange project worth over 1800 crore rupees catering to the needs of people in the region. The Prime Minister will also lay the foundation stone for water supply, sanitation and STP projects worth over 3000 crore rupees in several towns across Bihar aiming to provide clean and safe water to the citizens of these towns. He will lay the foundation stone for 500 MWh Battery Energy Storage System (BESS) capacity in Bihar. BESS are being installed at 15 grid substations of the state including Muzaffarpur, Motihari, Bettiah, Siwan among others. The capacity of the battery to be installed in each sub-station is between 20 to 80 MWh. The Prime Minister will also release the first instalment to more than 53,600 beneficiaries of PM Awas Yojana Urban in Bihar. He will also hand over keys to a few beneficiaries to mark the Grih Pravesh Ceremony of more than 6,600 completed houses of PMAY Urban.<>
**DHARMENDRA/SIWAN/MAIL/0552 HRS**

**SKS :: AARTI MP-I**
**20.06.2025**
**TELANGANA- COUNTDOWN IYD**

A 24-hour countdown event ahead of the International Yoga Day will be held this morning at the LB Stadium in Hyderabad under the aegis of Union coal and steel ministries. This celebration will bring together yoga practitioners, youth, and students from Hyderabad, Secunderabad, and Cyberabad. Telangana Governor Jishnu Dev Varma, Union minister G. Kishan Reddy, Union minister of state for steel Bhupathi Raju Srinivasa Varma, former vice-president M. Venkaiah Naidu, former member of the Women's Commission of India Khushbu Sunder, film actors Sai Dharam Tej and Meenakshi Chowdary will be among prominent who will be taking part in the event. Union Coal Mines Minister Kishan Reddy reviewed the event arrangements last evening and emphasised the importance of participant safety and ensuring facilities. The organisers have also invited celebrities, political leaders, sports stars, software engineers, doctors, and eminent personalities.

Union minister Dr Virendra Kumar will attend an event on International Yoga Day on June 21 featuring more than 3,000 people with disabilities (divyangjans), at the Kanha Wellness Centre in Chegur. An official release stated that the participants will represent 16 categories of

disabilities. The event is being organised by the department of empowerment of persons with disabilities (DEPwD) National Institute for the Empowerment of Persons with Intellectual Disabilities (NIEPID).<>
**M S LAKSHMI/HYDERABAD/MAIL/0545 HRS**

**SKS** **MP-II**
**20.06.2025**
**INDIA ENGLAND CRICKET TEST**

In Cricket, the first test of the five-match series of the Tendulkar-Anderson Trophy between India and England will begin at Headingley, Leeds, today. The match will begin at 03:30 PM, Indian Time. In the absence of senior batters like Rohit Sharma and Virat Kohli, all eyes will be on Shubman Gill - the new Indian skipper in white jersey.

In the pre-match conference, the newly appointed Indian skipper said that captaining the country is the biggest honour a player can get.

**[BYTE - GILL**
**https://x.com/BCCI/status/1935733492291170377]**

Moreover, Indian vice-captain Rishabh Pant said over his new role that it feels good but at the same time, it is also a responsibility.

**[BYTE - PANT**
**https://x.com/BCCI/status/1935416984683913458]**

Meanwhile, the new Anderson-Tendulkar Trophy was launched yesterday in the presence of veteran players James Anderson and Sachin Tendulkar. With this, the bilateral series between India and England, home and away, will be officially called after the names of these cricketing legends.<>
**CHIRAG/NET/0538 HRS**

**SKS** **MP-I**
**20.06.2025**
**ASHWINI VAISHNAV RUSSIA**

Union Minister for Railways, Information & Broadcasting, and Electronics & IT, Ashwini Vaishnaw, met Russian Deputy Prime Minister Alexei Overchuk yesterday. The meeting focused on strengthening cooperation in areas such as transport, connectivity, infrastructure, and rare earth metals. In a social media post, Vaishnaw said, he had a productive meeting with Russian Deputy Prime Minister Alexei Overchuk.

They discussed key areas of collaboration including transport, connectivity, infrastructure, and rare earth metals. The high-level meeting took place in St. Petersburg. According to a post shared by the Consulate General of India in St. Petersburg, the Union Minister is currently in Russia to attend the St. Petersburg International Economic Forum (SPIEF 2025), which began on June 18 and will continue until June 21.<>

**NET/0525 HRS**

**SKS MP-I 20.06.2025**

**MORN. AMIT SHAH-BENGALURU**

Union Home Minister Amit Shah reached Bengaluru last evening, to a warm welcome from BJP leaders and supporters. Shah met senior BJP leader and former Karnataka Chief Minister, BS Yediyurappa. Today, Shah will inaugurate the Bengaluru Campus of Adichunchanagiri University, further highlighting the Centre's focus on strengthening higher education infrastructure in the region. In a social media post, Shah said, he will attend the inauguration ceremony of the Bengaluru Campus of the Adichunchanagiri University today.

Meanwhile, Shah will embark on a two-day visit to Chhattisgarh on June 22 and 23, underlining the central government's commitment to bolstering internal security and development in the region. The visit is expected to strengthen coordination between the Centre and the state in combating left-wing extremism and accelerating growth, especially in vulnerable and backwards districts.<>

**NET/0427 HRS**

**SKS :: AARTI MP-I**

**20.06.2025**

**JUAL ORAM (FOR MORNING BULLETIN)**

Union Minister of Tribal Affairs Jual Oram said that around 2.5 lakh crore is being spent by the government for the development of Tribal Communities. In a podcast with Akashvani News, the minister said that the money is being spent by different ministries for the development of tribal communities.

**BYTE-JUAL ORAM**

**TALKS & CURRENT AFFAIRS UNIT/MAIL/0518 HRS HRS**

**GAURAV::RZ** **NP-I**

**19.06.2025**

**PRESIDENT-UTTARAKHAND VISIT**

President Draupadi Murmu arrived in Dehradun today on her three-day visit. She was welcomed by Governor Lieutenant General Gurmeet Singh and Chief Minister Pushkar Singh Dhami and other dignitaries at Jollygrant Airport. More from our Dehradun correspondent-

**V/C-SAKSHI SINGH**

***President Draupadi Murmu will inaugurate and lay the foundation stone of various projects at Rashtrapati Niketan tomorrow. During this, she will also lay the foundation stone of the President's Park. It is worth noting that Rashtrapati Niketan and Rashtrapati Tapovan are being opened to the general public from June 24. Meanwhile, tight security arrangements have been made in Dehradun in view of the President's visit. SAKSHI SINGH, AKASHVANI NEWS, DEHRADUN.***

**<><><>**

**SAKSHI SINGH/ DEHRADUN/ MAIL/ 2145HRS**